నవతెలంగాణ
మహబూబ్‌నగర్
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

బర్ల షెడ్డును తొలగించండి : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భూత్పూర్ మండలం మదిగట్ల గ్రామంలో దళిత కాలనీకి ఆనుకొని ఉన్న బర్ల షెడ్డును వెంటనే తొలగించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే. గోపాల్,కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు మాణిక్యం రాజు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.సోమవారం ప్రజావాణిలో ఆ దళిత కాలనీ వాసులతో కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదిగట్ల గ్రామంలో దళిత కాలనీకి ఆనుకొని మల్ రెడ్డి అనే భూస్వామి 2 ఎకరాలు కొని బర్ల షెడ్డు నిర్మించారని తెలిపారు. అందులో 150 నుండి 200 వరకు బర్లు అండ్ ఆవులు పెంచి పాల వ్యాపారం చేస్తున్నాడని తెలిపారు. బర్ల యొక్క మూత్రాలు, పేడ కాలనీ లోకి వదలడం వల్ల మొత్తం దుర్వాసనతో మనుషులు జీవించ లేనంత దుస్థితి నెలకొన్నదని వారు తెలిపారు.ఇప్పటికీ అనేకమంది ఆ దుర్వాసనతో అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి ఆ షెడ్డును అక్కడి నుంచి తరలించి మాకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత కారణం చెందిన వారు పాల్గొన్నారు.

స్థానిక సంస్థ ల ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మహ బూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లా డుతూ కులగణన చేపడతామని ముఖ్య మంత్రి ప్రకటించడాన్ని స్వాగతి స్తున్నామన్నారు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నిక లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హా మీని అమలుపరిచి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలని తెలిపారు. పంచా యతీరాజ్ సంస్థల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ,చైర్మన్లు,వార్డ సభ్యులు, కౌన్సి లర్లు, కార్పొ రేటర్ల పదవుల్లో జనాభా దామాషాప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పిం చాలని డిమాండ్ చేశారు బిసీ కార్పొ ంషన్, బీసీఫెడరేషన్‌ల ద్వారా చేతివృత్తుల పై ఆధాం 'పడి జీవించే వారికి 100శాతం రాయితీతో రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



నవతెలంగాణ- జడ్చర్ల

నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి జగన్, మండల కార్యదర్శి ఈర్లపల్లి యాదయ్య అన్నారు. తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల మండలంలో టౌన్,గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఖాళీ స్థలం ఉన్న నిరుపేదలకు 120 గజాలు స్థలము కేటాయించి ఇంటి నిర్మాణం కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పది లక్షల రూపాయలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ,అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంచాలని వినతి పత్రాన్ని. తహసీతల్దార్ సత్యనారాయణ రెడ్డికి ఇచ్చామన్నారు.జడ్చర్ల మండలంలో టౌన్ మరియు గ్రామాలలో మల్లె బోయిన్పల్లి, బురెడ్డిపల్లి మాచారం ,గొల్లపల్లి, లింగంపేట్ గోప్లాపూర్ ,కొండేడు , చిన్నఆదిరాళ, పెద్ద ఆదిరాల నెక్కొండ ,గుట్టకాడిపల్లి తంగేళ్లపల్లి ,చర్లపల్లి, నాగసాల కిష్టంపల్లి పలు గ్రామాలలో ప్రజా సంఘాలుగా సర్వే చేశామన్నారు. లబ్ధిదారుల తో వ్యక్తిగత దరఖాస్తులను దాదాపు 2000 మంది లబ్ధిదారులతో దరఖాస్తులను పెట్టించామన్నారు. అనేక దఫాలుగా ధర్నాలు నిరసనలు రిలే దీక్ష లాంటి కార్యక్రమాలు చేశామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ సంబంధిత అధికారులు అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు ఇవ్వాలన్నారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షులు పి జగన్ మండల కార్యదర్శి ఈర్లపల్లి యాదయ్య, మండల మహిళా నాయకురాలు మంజుల పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న సమ్మె



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సోమవారం రోజు కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్ కు ఫిబ్రవరి 16 జరిగే సమ్మె విషయమై సకల కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయ కులు గణేష్, టీఎన్టీయూసీ జిల్లా నాయకులు ధన్వాడ రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన ఫిబ్రవరి 16న సమ్మె జరగబోతుందని తెలిపారు. ఈ సమ్మెలో జిల్లాలోని స్కీమ్ వర్కర్లు, గ్రామపంచాయతీ, మున్సిపల్, అంగన్వాడి ,ఆశ, వివో ఏ, భవన నిర్మాణము కార్మికులు,హమాల్లీలు తదితర రకాల అందరూ సమ్మెలో పాల్గొంటున్నారని. సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. మూసాపేట మండలం లోడింగ్ అన్లోడింగ్ అమాలిస్ యూనియన్ కార్మికులు సంఘం రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకునే సంవత్సరమైనా రిజిస్ట్రేషన్ చేయ నందున కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. దీనికి మద్దతుగా ట్రేడ్ యూనియన్ల నాయకులందరూ పాల్గొని మద్దతుగా మాట్లాడి లేబర్ ఆఫీస్ లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాలని, ఏ ఎల్ ఓ భాసిత్ ను సస్పెండ్ చేయాలన్నారు..అప్లై చేసుకొన్న సంఘాలు తక్షణమే రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు ఆల్ ట్రేడ్ యూనియన్లు వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ రవి నాయక్ బాసిత్ పై విచారణ ఆదేశించారు. ఇందులో అమాలి కార్మికులు నాగయ్య మైబు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ వికాసమే టీఎస్ యూటీఎఫ్ లక్ష్యం

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు

నవతెలంగాణ- మిడ్జిల్

విద్యారంగ వికాసం కోసం మరియు ప్రభుత్వ ఉద్యోగస్తులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం ఉద్యోగస్తుల పక్షాన ఉండి పోరాటం చేస్తున్నది టీఎస్ యూటీఎఫ్ లక్ష్యమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు అన్నారు. సోమవారం మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయుల మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు ఉపాధ్యాయ సమస్యలను సాధించి ఉపాధ్యాయ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన టీఎస్ యుటిఎఫ్ సంఘాన్ని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ఉపాధ్యాయ సంఘాలకు చేయాలని కోరారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నారు.

టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు వెంకటయ్య , యూపీఎస్ చిల్వేర్ ప్రధాన కార్యదర్శి రమేష్ ,-వెలుగొమ్ముల. ఉపాధ్యక్షులుగా జానకమ్మ పిఎస్ బోయిన్పల్లి .గోవర్ధన్ జెడ్పీహెచ్‌ఎస్ అయ్యవారిపల్లి కోశాధికారి . రవికుమార్ పిఎస్ కాటన్ గడ్డ తాండ కమిటీ సభ్యులుగా బాల్ రాజు, కృష్ణవేణి, విజయ భాస్కర్, శ్రీనివాసులు, నాగేశ్వరి, వినోద్ కుమార్, కృష్ణయ్య, రమేష్, ప్రవీణ, సావిత్రి,నర్సింలు,రాములు, ధనలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సరస్వతి, వెంకటయ్య సుధాకర్ అయ్యవారిపల్లి మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలి : ఎంపీపీ

నవ తెలంగాణ- మిడ్జిల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో సబ్కి యువజన, సబ్ కి వికాస్ పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 9 శాఖల నుండి పనుల ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. అందులో ప్రయారిటీ ప్రకారం నిధులు మంజూరు కావడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సాయి లక్ష్మి,ఎంపీవో అనురాధ, ఏవో సిద్దార్థ, మండల విద్యాధికారి మంజుల దేవి,వెటర్నరీ డాక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల సర్వేతో సతమతం ?

- ఇప్పటికీ 14 సార్లు సర్వే
- టీఆర్‌ఎస్ కాలంలోనే అవినీతి జరిగిందంటూ ఫిర్యాదులు
- లబ్ధిదారుల కంటిలో కునుకు లేకుండా చేస్తున్న అధికారులు
- ఒకసారి రెవెన్యూ మరోసారి హౌసింగ్ కలెక్టర్ కార్యాలయం నుంచి సర్వేలు
- లబ్దారులను సర్వేల పేరుతో ఇబ్బంది పెట్టొద్దు : లబ్ధిదారులు



మన పాలకులు పరిపాలనలో పిచ్చి తుగ్లకును మించిపోయారు. పాలకులే అవినీతికి పాల్పడతారు. వారే సర్వే చేస్తారు. చివరికి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు సర్వే రిపోర్ట్ లన అందజేస్తారు. అయితే ఇక్కడ రెండు పడకల గదులు దక్కించుకున్న లబ్ధిదారులకు కంటిలో కునుక లేకుండా చేస్తున్నారు. ఇప్పటికే 14 సార్లు సర్వే చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవినీతి ప్రక్షాళన పేరుతో మరోసారి సర్వే చేస్తున్నారు. ఇందులో కొన్ని అవకతవకలు బయటపడుతున్నప్పటికీ... నిజమైన లబ్ధిదారులకు ఇబ్బందిగా మారింది. రెక్కాడి తేగానే డొక్క డొక్కనిండని పేదలు సర్వే వల్ల పనులకు పోకుండా ఇంటి దగ్గరనే పడిగాపులు కాసే పరిస్థితులు నెలకొన్నాయి.

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోని ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సదుపాయం కల్పించి వారికి సమాజంలోని ఇతరులకు మాదిరిగానే స్వగృహ వసతి కల్పించాలనే సదుద్దేశంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు జిల్లాలోని పలు ప్రాంతాలలో అభాసు పాలయ్యింది. ఎస్వీఎస్ వీరన్న పేట జడ్చర్ల దివిటిపల్లి దేవరకద్రలో ఎక్కువగా రెండు పడకల గదులను నిర్మించారు.ఇల్లు లేని నిరుపేదలకు దక్కాల్సిన ఇల్లు సంబంధిత అధికారుల అవినీతి అక్రమాల కారణంగా అనేకమంది అనర్హులకు దక్కాయని ఆరోపణలు ఉన్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో జరిగిన అవినీతి అక్రమాలు కో కొల్లలు గా ఉన్నట్లు సంబంధిత ఉన్నతాధికారుల ప్రస్తుత ప్రజాప్రతినిధుల దృష్టికి రావడంతో వాటిలోని నిజానిజాలను తెలుసుకోవడానికి, వాటిని అర్హులకు దక్కేలా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. వీరన్న పేట ఎస్ వి ఎస్ బ్యూటీ పెళ్లిలో 18 బృందాలుగా ఏర్పడి కలెక్టరేట్ సిబ్బందితో సర్వేలు చేయిస్తున్నారు. కాంగ్రెస్ రాకముందు 13 సార్లు సర్వే చేయగా కాంగ్రెస్ వచ్చిన తర్వాత 45 రోజుల లోనే రెండుసార్లు సర్వే చేసి లబ్ధిదారులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. అవినీతి జరిగినచోట ప్రక్షాళన చేయాల్సిన విషయంలో ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ నిజమైన లబ్ధిదారులకు ఈ సర్వే పేరుతో అధికారులు ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ముఖ్యంగా 563 సర్వేనెంబర్ క్రిస్టియన్ పెళ్లిలో సుమారు 15 సంవత్సరాల క్రితం పట్టాలు పొందిన వారు ఉన్నారు. అప్పటి కలెక్టర్ రోనాల్డ్ రోజ్ పట్టాలను స్వాధీనం చేసుకొని వారికి దివిటిపల్లి వీరన్న పేటలో రెండు పడకల గదులను కేటాయించారు. ఆ తర్వాత మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ దివిటిపల్లి లబ్ధిదారులను సైతం ఇబ్బందుల పాలు చేసేలా లబ్ధిదారుల లిస్టు నుండి పేర్లను తొలగించారు. అప్పటి నుండి ఇప్పటివరకు నిజమైన లబ్ధిదారులు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇంకెన్ని సార్లు సర్వే చేస్తే అభివృద్ధి పనులు బయటపడతారు. తెలంగాణ రాష్ట్రం లో మూడోసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పారదర్శకంగా పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

బయటపడుతున్న అవినీతి చిట్టా

అధికారుల విచారణలో ఒక్కో వ్యక్తికి రెండు ఇళ్లు, స్వంత గృహాలు ఉన్నవారికి కూడా డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయి ంచినట్లు అధికారుల విచారణలో బయట పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా రెండు పడకల గదులు తీసుకున్నవారు కొందరు ఇతరులకు అమ్మేసినట్లు తెలుస్తోంది. ఫోటో మార్చి తహసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు అధికారుల విచారణలో వెల్లడి అవుతుంది.అంతేకాక లబ్ధిదారుల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, నెలకు లక్ష రూపాయల దాకా పెన్షన్ పొందుతున్న రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నట్లు అధికారుల దృష్టికి వస్తుండడంతో ఈ వ్యవహారంలో ఎన్ని అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయో అర్థం అవుతుంది. విచారణలో బయటపడుతున్న అవినీతి అక్రమాలు,వాటిని చూస్తున్న అధికారులు ఆశ్చర్యపోయి నోరేళ్ళ పెడుతున్నారు. ఇందులో అమాయకులు బలవుతున్నారని సమాచారం. తమ చేతికి పట్టా ఇవ్వడానికి అమౌంట్ పుచ్చుకున్న అధికారులు ఇప్పుడు కనబడటం లేదు. ఎవరిని అడగాలో తెలియని దయనీయస్థితి లబ్ధిదారులు నెలకొన్నది. స్థానిక అధికారులను విచారణకు వినియోగిస్తే, వారిపై అక్రమార్కుల ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని భావించి జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఇతర మండలాల అధికారులను ఈ విచారణకు వినియో గిస్తున్నట్లు కూడా సమాచారం. అధికారుల విచారణతో ఇప్పటికే కొందరు ఉద్యోగాలు కూడా కోల్పోయే ప్రమాదం నెలకొంది. ఈ ఒక్క నియోజకవర్గంలో విచారణ సాఫీగా జరిగి అక్రమాలు బయటపడితే జిల్లా వ్యాప్తంగా ఉన్న అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తే అవకాశం ఉంది. అందుకే జిల్లా కలెక్టర్ ఈ విచారణను పకడ్బందీగా వేగవంతంగా కొనసాగించేలా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

నిజమైన లబ్ధిదారులను ఇబ్బంది పెట్టద్దు

మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో అనేకమంది పేదలు ఆవా సాలు లేని వారు రెండు పక్కల గదుల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నారు. గత పాలకులు గుర్తించి వీరికి ఆవాసయోగ్యం కల్పించారు. ఇందులో అధికారుల చేతివాటంతో అవినీతి జరిగిందనేది విమర్శలు వస్తున్నాయి. అవినీతిపక్షాలన పేరుతో ఇప్పటికే 15 సార్లు సర్వే చేశారు. దీంతో నిజమైన లబ్ధిదారులకు ఇబ్బంది కలుగుతుంది. సర్వే పేరుతో ప్రక్షాళన పేరుతో కంటిమీద కునుకు చేస్తున్న అధికారులు వెంటనే సర్వేలను ఉపసంహరించుకోవాలి. ఇప్పటికే మీ సర్వేలలో వచ్చిన అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకుండా లబ్ధిదారుల ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం.

కడియాల మోహన్
వ్యవసాయకార్మిక సంఘం
జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజావాణిలో ప్రజలు నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు ,డిఆర్డిఓ యాదయ్య, డిఆర్ఓ కే వి వి రవికుమార్, జెడ్పిసిఈవో జ్యోతి, జిల్లా అధికారులు ప్రజావాణి సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం ఎక్కువగా ఫిర్యాదులు రాగా, పెన్షన్, ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన వాటిపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. కాగా కొన్ని ఫిర్యాదుల పరిష్కారం విషయమై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, తహసీల్దార్లతో నేరుగా మాట్లాడుతూ ఫిర్యాదు వివరాలను అధికారులకు తెలిపారు. వాటికి సంబంధించి చర్య తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.జిల్లా స్థాయి ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులను తన వద్దకు పిలిపించుకొని కొన్ని ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని జాప్యం చేయవద్దని, దానివల్ల ఫిర్యాదుదారులకు ఇబ్బంది కలుగుతుందని, ఇదే విషయాన్ని కింది స్థాయి అధికారులకు తెలియజేయాలని చెప్పారు

జంతువుల పట్ల ప్రజలకు గౌరవం దయ ఉండాలి : కలెక్టర్

జిల్లాలో జంతువుల పట్ల ప్రజలకు గౌరవం దయ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ అన్నారు.సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జంతు సంరక్షణపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతు పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం వన్యప్రాణి సంరక్షణ చట్టం ,జంతు హింస నివారణ చట్టం వంటి అనేక చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. జంతువుల పట్ల ప్రతి ఒక్కరు గౌరవం దయ కలిగి ఉండాలని, వాటికి ఎలాంటి హాని చేయకూడదని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం జంతు పరిరక్షణ పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జంతు సంరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ జంతు కల్యాణ మండలిని (ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా) ను సైతం స్థాపించిందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక జంతు సంరక్షణ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి మధుసూదన్ గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, డిఆర్ఓ కెవివి రవికుమార్ ,జెడ్పిసిఈఓ జ్యోతి, డి ఆర్ డి ఓ యాదయ్య, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పోలీస్ సిబ్బంది ఆరోగ్య పై ప్రత్యేక దృష్టి : ఎస్పీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి ఉండాలనే ఉద్దేశ్యంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఐపీఎస్ చొరవతో హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్ సహకారంతో పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాట్లాడుతూ.. ప్రస్తుతం పోలీసు శాఖలో ఎక్కువ సమయం ఒత్తిడితో కూడిన పని వేళల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, క్యాన్సర్ తదితర వ్యాధులు వస్తున్నాయని, అందువల్ల సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవడం ద్వారా వారి ఆరోగ్యం. బీపీ, షుగర్, క్యాన్సర్, ఆర్థోపెడిక్, గ్యాస్ట్రోలాజీ బోన్ డెన్సిటీ, యూరాలజీ తదితర విభాగాలకు సంబంధించిన సిబ్బంది అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోభిషన్ ఎస్పీ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, శ్రీనివాసులు హాస్పిటల్ డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన 7800 కోట్ల స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యా రంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలనీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకై మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న 7800 కోట్ల స్కాలర్షిప్, మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి.అన్నారు. పెరిగిన ధరలకు అను నుగు ణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి. ఇప్పటికే మెస్ కాస్మోటిక్ చార్జీలు 6300 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయన్నారు. అవి తక్షణమే విడుదల చేయాలన్నారు..రెగ్యులర్ డీఈవో, డిప్యూటీ డిఈవో,ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి. అద్దె భవనాల్లో కొనసాగిస్తున్న గురు కులాలు, సంక్షేమ ఆస్తులకు సొంత భవనాలు కేటాయించాలి. జిల్లాలో పెండింగ్ లో ఉన్న డైట్ బిల్స్ వెంటనే విడుదల చేయాలన్నారు.ప్రతి మండల కేంద్రానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు, శ్రీనాథ్,రాధిక శ్రీను విద్యార్థులు పాల్గొన్నారు..

ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి



హన్వాడ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎంఈఓ రాజు నాయక్ పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల భవనంలో ప్రాథమిక ప్రాథమి కోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అన్ని ఉన్నత పాఠశాలలు ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రణాళికలతో బోధించాలని సూచించారు. అందరూ ఉన్నతి లక్ష ఎఫ్ఎం కార్యక్రమాల పద్ధతిలో విద్యార్థులకు బోధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్ రాములు ప్రధాన ఉపాధ్యాయులు గోపాల్ నాయక్, అబ్దుల్ సమద్, ఇందిరా దేవి, పద్మావతి అబేదాబేగం, ఉపాధ్యాయులు సీఆర్పిలు పాల్గొన్నారు.

ప్రజల మధ్యలో ఎమ్మెల్యేలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజలతో మమేకమై రాష్ట్ర సచివాలయం ఆవరణలో సోమవారం సామాన్యుల మాదిరిగా సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలిసి సచివాలయం బయట సాధారణ పౌరుల మాదిరిగా పండ్ల రసాలను స్వీకరించారు. బిఆర్ఎస్ నాయకుల మాదిరిగా కాకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసమే పనిచేస్తూ ప్రజలు సమస్యల ను పరిష్కారానికి పనిచేస్తూ నే నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమై పాలకులం కాదు సేవకులు గా ఉంటామని మాటలోనే కాదు ఆచరణలో కూడా చూపిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు.

క్రీడలను ప్రారంభించిన ఎస్పీ



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని నూతన జిల్లా ఎస్పీ కార్యాలయం పరేడ్ గ్రౌండ్లో సోమవారం ఎస్పీ రక్షితకే మూర్తి పోలీసు సిబ్బందికి వాలీబాల్, కబడ్డీ క్రికెట్ , రన్నింగ్ , లాంగ్ జంప్ , బ్యాట్మెంటన్ పోటీలను బెలూన్స్ ఎగరవేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని, క్రీడాకారులు క్రీడాస్పూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహ పూర్వకంగా ఆడాలని అన్నారు. గెలిచినవారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహ పూర్వ కంగా క్రీడా స్పూర్తితో మెలగాలని, అదేవిధంగా నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని సూచించారు. క్రీడలతో శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారని, క్రీడలను తాను ప్రోత్సహిస్తానని తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



వనపర్తి : ప్రజావాణిలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబధిత శాఖాధికారులు, తహసీల్దార్లు తమ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునకు ఒక కాపీ పంపిస్తూ మరో కాపీని జిల్లా కలెక్టర్ కు పంపిచవల్సింది గా ఆదేశించారు. అంతే కాకుండా ప్రజల నుంచి సమస్యల పై చాలా దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఏ శాఖకు సంబంధించి ఆ శాఖ వారు సత్వరమే పరిష్కరించి ఫిర్యాదు దారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. పరిష్కరించేందుకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. జిల్లా అధికారులు, ఆన్లైన్ ద్వారా తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ - వనపర్తి

నులిపురుగుల వల్ల ఎదిగే పిల్లలలో రక్తహీనత వచ్చి అనేక సమస్యలకు గురవుతారని అందువల్ల నులి పురుగుల నివారణకు ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ఫిబ్రవరి 12న 1-19 సంవత్సరాల్లోపున్న పిల్లలకు నివారణ మందు తినిపించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల్లో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ఫిబ్రవరి 12 వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి చిన్నారికి నులి పురుగుల నివారణ(అల్బెండజోల్) మాత్రను తప్పక వేయించాలన్నారు. 1 నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరేళ్లు నిండి 19 ఏళ్లు వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో, హాస్టల్ , గురుకుల, కే.జి.బి.వి ల్లో మందును దగ్గరుండి తినిపించాలి అని ఆదేశించారు. 1 నుంచి 2 సంవత్సరాల చిన్నారులకు 200 మి.గ్రా(సగం)మాత్ర, 2 నుంచి 3 సంవత్సరాల వయస్సు వారికి 400 మి.గ్రా ఒక మాత్ర చూర్ణం చేసి తినిపించాలి. 4 నుంచి 19 సంవత్సరాల బాల బాలికలకు 400 మి.గ్రా ఒక మాత్ర నమిలి మింగాల్సి ఉంటుంది. ఒకవేళ ఫిబ్రవరి 12 వతేదీన ఏదేని కారణం చేత మాత్ర తీసుకోని పక్షంలో ఎలాంటి వారికి ఫిబ్రవరి 19వ తేదీన మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల, కళాశాల స్థాయిలో సంబంధిత ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులందరికీ మాత్రలు తినిపించే విధంగా బాధ్యతలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎల్బీ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ తిరుపతిరావు, ఆర్డీవో ఎస్ పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, డా . రవి శంకర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సురక్షితమైనవి ఈవీఎంలు..

ఎన్నికల నిర్వహణకు వినియోగిస్తున్న ఈ.వీ.ఎం లు అత్యంత సురక్షితం తో పాటు ఖచ్చితత్వంతో కూడినవని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సోమవారం ఉదయం ఐ.డి.ఓ. సి లోని రూమ్ నెంబర్ 10 లో ఈవియం, వి.వి ప్యాట్ ల ప్రదర్శనను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ప్రజా ప్రతినిధులు నమూనా ఓటును వినియోగించి తాము వేసిన అభ్యర్థి కే ఓటు పడిందా లేదా అని నిర్ధారించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ భారత దేశంలో ఎనికల నిర్వహణ కు వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు అత్యంత సురక్షితమైనవని తెలిపారు. వీటికి ఇతరత్రా ఎలాంటి డివైజ్ తో కానీ నెట్వర్క్ తో కానీ అనుసంధానం చేసేందుకు వీలు లేనివని తెలిపారు. ఓటరు తమ ఓటును



ఏ గుర్తు పై నొక్కుతారో అదే గుర్తుకు తన ఓటు నమోదు అవుతుందన్నారు. ఇప్పటి వరకు ప్రపంచంలో వీటి పనితీరును ఎవరు తప్పుగా నిరుపించలేదని తెలిపారు. నేటి నుండి కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 10 లో ఈవీఎం, వీవీప్యాట్ ల ప్రదర్శన ఉంటుందని ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎవరైనా సర్ ప్రదర్శన కేంద్రంలో నమూనా ఓటింగ్ ను వేసి పనితీరును పరిశీలించుకోవచ్చని తెలిపారు. అంతకుముందు కలెక్టరేట్ లోని ఈవీఎం గోదాం నుంచి ప్రజా ప్రనిధుల సమక్షంలో ప్రదర్శనకు ఈవీఎం, వీవీప్యాట్ లను తీసుకున్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు, ప్రజాప్రతినిధులు బీజేపీ నుంచి డీ. ప్రవీణ్, సీపీఎం నుంచి పరమేశ్వర్ , సీపీఐ రమేష్, బీ.ఆర్.ఎస్ నుంచి గట్టు యాదవ్, బీ.ఎస్.పీ నుంచి జి. ఎల్లస్వామి, ఎం.ఐ.ఎం ఎం.ఎ. రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది



ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ అమరచింత మండల కేంద్రంలోని గత ప్రభుత్వంలో అనేకసార్లు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం,పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నూతన ప్రభుత్వంలో నైనా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గతసంవత్సరం కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలు సంబంధించిన మెస్ బిల్లులు దాదాపు రూ.6,300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయలేదని అన్నారు.అలాగే గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదని, వార్డెన్లు అప్పులు తీసుకుని వచ్చి హస్టల్స్‌ను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పేద విద్యార్థులు చదువుకుంటున్న వసతిగృహాలకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించడం లేదన్నారు. అలాగే గత ఆరు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో రూ.7200కోట్ల స్కాలర్ షిప్స్ , ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల కాలేదని, అనేక సార్లు ఉద్యమాలు చేసిన గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఈ ప్రభుత్వం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన అమలు చేయాలని, ఖాళీగా ఉన్న 26 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాఘవ , ఎస్ఎఫ్ఐమండల ఉపాధ్యక్షులు రమేష్, చందు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



ఆత్మకూరు : అమరచింత పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమ వారం ధర్నా నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్‌లు మాట్లాడు తూ1997లో అమరచింతలోని దుంపాయి కుంటలో ప్లాట్లు పంపిణీ చేశారని , 27 ఏళ్లు అవుతున్న పొజిషన్ చూయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి అదే స్థలంలో పేదలు గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఎమ్మెల్యే ,తహసీల్దార్‌లు స్పందించి వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెలలో పార్లమెంట్ ఎన్నికలకు కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున, అంతకు ముందే పట్టాలు పంపిణీ చేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు రాఘ వేంద్ర, వసంత, శాంత, మాణిక్యమ్మ, మహిమూద, తిరుమల, శీను, మార్త మ్మ తిరుమల , కురుమన్న, ప్రేమ మ్మ,బాలకృష్ణ,బొగ్గు రఘు, సాగర్, జానకి రాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై శిక్షణ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నివా రణ దినోత్సవ సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో శిక్షకులు డాక్టర్ శరత్ మాట్లాడుతూ చిన్నారులకు ఒకటో సంవ త్సరం నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలకు అల్బెండా జోల్ మాత్ర లను విధిగా వేయిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, విద్యాధికారి భాస్కర్ సింగ్, సురేష్ కుమార్, సామ్రాజ్యలక్ష్మి , ప్రభుత్వ, ప్రైవేటు ప్రధానో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు ఘన సన్మానం

వీపనగండ్ల / మదనాపురం : మండలంలోని ఆ గ్రామాల సర్పంచుల పదవీకాలం ఈ నెలాఖరుకు ముగియనుండడంతో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్లకు ఎంపీపీ కమలేశ్వరరావు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికా రులు పూలమాల, శాలువాతో, షీల్డ్‌లు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల్లో చేసిన సేవలను కొనియాడారు.అలాగే మదనాపురం మండలంలోని బీఆర్ఎస్ కార్యాల యంలో ఆయా గ్రామాల ఉపసర్పంచులను మండల ప్రజాప్ర తినిధులు, నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆష్కరణ

వనపర్తిరూరల్ : టీపీజేఎంఏ 2024 సంవత్సర ప్రవేట్ జూనియర్ కాలేజీల క్యాలెండర్‌ను వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రక్షిత కే మూర్తి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు డ్రగ్స్ , గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, సోషల్ మీడియాను అవసరం ఉన్నంతవరకే వాడుకో వాలని , సోషల్ మీడియాలో ఇష్టం వచ్చిన టువంటి వాటిని పోస్టులు చేయవద్దని విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి : ఎంపీపీ

వీపనగండ్ల : వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కమలేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో గ్రామాలలో నర్సరీలలో మట్టి కొట్టిన డబ్బులు, ట్యాంకర్ డబ్బులు, సో పిట్స్ చేసిన పనులకు తదితర పనులకు సంబంధించిన డబ్బులు రాలేదని, గోపాల్దిన్నె, సంపత్ రావు పల్లి, కల్వరాల, సంగినేనిపల్లి రామల సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఏపీవో శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఆన్లైన్లో కొంత టెక్నికల్ ప్రాబ్లం వల్ల డబ్బులు రాలేదని పేర్కొన్నారు. ప్రాబ్లం ఎక్కడ జరిగింది తెలుసుకుంటానని ఎన్ని గ్రామాల సర్పంచ్లకు పూర్తి వివరాలు ఇవ్వాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎంపీపీ పేర్కొన్నారు. అదేవిధంగా దశాబ్ది ఉత్సవాల్లో ఖర్చుపెట్టిన డబ్బులు రాలేదని సర్పంచులు పేర్కొన్నారు రంగవరం గ్రామంలో విద్యుత్ స్తంభాలు , వైర్లు కనెక్షన్ ఎందుకు ఇవ్వడం లేదని విద్యుత్ ఏఈ మాట్లాడుతున్న సందర్భంలో ఎంపీపీ ప్రశ్నించారు. గ్రామ సర్పంచ్ అందుకే సమావేశానికి రాలేదని రెండు రోజుల్లోగా స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోపాల్‌దిన్నె గ్రామంలోని పాఠశాల ఆవరణలో 11 కేవీ విద్యుత్ వైర్లు ఉండడంతో పిల్లలకు ప్రమాదం పొంచి ఉందని, మార్చాలని అనేకసార్లు ఏఈ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని సర్పంచ్ విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సంఘం సభ్యులు వరి కొనుగోలు కేంద్రాలలో మామూలు ఇచ్చిన తనకు నచ్చిన రైస్ మిల్లులకు అలర్ట్ చేయడం జరుగుతుందని, ఒక రైతు తూకం చేసి తరలించకుండా నిర్లక్ష్యం చేశారని మామూలు ఇస్తే త్వరగా తరలించడం జరుగుతుందని, దీంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని వల్లభాపురం సర్పంచ్ రవీందర్ రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. ఏపీఎం మాట్లాడుతున్న సందర్భంలో గ్రామాలలో మహిళా సంఘం ద్వారా కొనుగోలు కేంద్రాలు రైతుల కోసమా కమిషన్ల కోసం ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. జిల్లా అధికారులు ఏ రైస్ మిల్‌కు అలర్ట్ చేయమని ఆదేశాలు వస్తే ఆ రైస్ మిల్ కు ధాన్యం పంపడం జరుగుతుందని ఏపీఎం బిచ్చన్న పేర్కొన్నారు. వేసవిలో జూరాల బీమా కెనాల్ లో శిథిలావస్థకు చేరాయని వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జూరాల, ఉపాధి అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని



అన్నారు. అధికారులు తమ నివేదికను విన్నవించారు, గ్రామాలలో మిషన్ భగీరథ పైప్లైన్ పెండింగ్ పనులు పరిశీలించి పూర్తిచేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఎంపీపీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, ఎంపీడీవో కథలప్ప, తహసీల్దార్ వరలక్ష్మి పీ ఆర్ ఏ ఈ, వరుణ్ తేజ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, డాక్టర్ వంశీకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవన్న, మిషన్ భగీరథ ఏఈ రామాంజనేయులు, ఎంపీఓ శ్రీనివాసరావు, వివో, డాకేశ్వర్ గౌడ్, ఏపీవో శేఖర్ గౌడ్, సర్పంచులు మౌలాలీ, విజయ్ కుమార్, రామేశ్వరరావు, పద్మ, మానస మౌలాలి, చంద్రకళ, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి ,రాము, కో ఆప్షన్ సభ్యురాలు మౌలానా బీ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కోరం లేకుండా మండల సమావేశం..

మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి 8 గ్రామాల ఎంపీటీసీలు హాజరు కావాల్సి ఉండగా దాంట్లో , వీపనగండ్ల, తూముకుంట, కల్వరాల 3 గురు ఎంపీటీసీ సభ్యులు, మాత్రమే హాజరయ్యారు. ముగ్గురిలో ఒకరు ఎంపీపీ కావడం విశేషం. మిగతా ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరు కావడంతో సమావేశం కోరం సభ్యులు లేకున్నా మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేయకుండా నిర్వహించారని పలువురు విమర్శిస్తున్నారు. కోరం సభ్యులు లేకుండా సమావేశం నిర్వహించా వచ్చా ? వాయిదా వేయవచ్చ ? అని నవతెలంగాణ విలేకరి ఎంపీడీవో కథలప్పను వివరణ కోరగా 8 సభ్యులకు గాను 3 సభ్యులు హాజరైన సమావేశం నిర్వహించుకోవచ్చునని సమాధానం ఇచ్చారు.



క్రీడలతో మానసికోల్లాసం

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఏ.కరుణశ్రీసాయి

పెబ్బేరు : క్రీడలతో మానసిక ఉల్లాసం పొందవచ్చు అని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. సోమవారం పుర పాలకవర్గం ఆధ్వర్యంలో మున్సిపల్ క్రీడమైదానంలో ఉమ్మడి మండల కబడ్డీ , వాలీబాల్ పోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌడేశ్వరిదేవి జాతర సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఉమ్మడి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని ఉత్సాహంగా వారితో పాటు కాసేపు క్రీడలు ఆడారు. అత్యత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్నటువంటి మున్సిపల్ క్రీడ మైదానంలో మొట్టమొదటిసారిగా ఉమ్మడి మండల తరపున ఆటల పోటీలు ప్రారంభించడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు వ్యాఖ్యానించారు. క్రీడాకారులు ఇట్టి పోటీలలో క్రీడా స్పూర్తిని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, పద్మ వేణు యాదవ్, మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, చిన్న ఎల్లారెడ్డి, గోపి బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, క్రీడాకారులు , క్రీడాభిమానులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వీపనగండ్ల : గ్రామాలలో వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించి వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్ర మంలో వైద్యసిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

వనపర్తిరూరల్ : వనపర్తి పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది అసిస్టెంట్ , వంట మనిషి రెండు పోస్టులకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు తెలిపారు. దరఖాస్తులను అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల వనపర్తిలో ఐదు రోజులలోపు సమర్పించాలన్నారు. వీరి నియామకాన్ని జిల్లా స్థాయి కమిటీ ద్వారా చేయనున్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, డెమో ద్వారా నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్

పెబ్బేరు :మండల కేంద్రంలో సోమవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాల లో 8వ 9వ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వారి పాఠశాలలో నిర్వహించిన పాఠశాల స్థాయి పరీక్షలో ప్రథమ స్థానం నిలిచిన విద్యార్థులు మండల స్థాయిలో పాల్గొన్నారు. ఇక్కడ జరిగిన మండల స్థాయి పరీక్షలు ప్రభుత్వ విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం పొందారు.వీరితో పాటుగా ప్రభుత్వ పాఠశాల విభా గం తెలుగు మీడియంలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రైవేటు పాఠశాల విభాగంలో మాస్టర్ మైండ్ ఒలంపి యాడ్‌కు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. వీరికి తిరిగి ఫిబ్రవరి 3వ తేదీన జిల్లా స్థాయిలో పరీక్ష నిర్వహించనున్నారు. స్థానిక మండల ఎంఈఓ శ్రీ జయ రాములు బాలుర ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఏబీఎన్ రావు జనవిజ్ఞాన వేదిక నాయ కులు వీరస్వామి ఖాజా నాగ శేషు వీటితోపాటు విద్యార్థులు వెంబడి వివిధ పాఠశాల గైడ్ టీచర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ జయ రాములు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారిని నిర్వహించే కార్యక్రమాలు ప్రజలు, విద్యార్థులకు ఉపయో గకరంగా ఉంటాయని, ప్రజల్లో మూఢన మ్మకాలను పారదో లడానికి జనవిజ్ఞాన వేదికవారు కృషి చేస్తారని ఈ సందర్భంగా వారిని అభినం దిం చారు. అదే విధంగా గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు ఏబీఎన్‌రావు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులు చదువుకు న్నటువంటి సైన్స్‌ను నిత్య జీవితంలో ఉపయోగించుకునే విధంగా విద్యార్థులకు ఉపయోగ పడేటట్లుగా జన విజ్ఞాన వేదిక వారు పరీక్ష నిర్వహి స్తూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీస్తూ వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి కావలసిన అన్ని అంశా లను పరిగణలోకి తీసుకొని చాలా చక్క గా పరీక్ష కూర్పు ఉంటుందని విజేతలను అభిన ందించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న బీజేపీని ఓడిద్దాం

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ- కందనూలు

దేశంలో వివిధ రాష్ట్రాలలో ప్రజాస్వామ్యతంగా ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపరుస్తూ తమ కైవసం చేసుకునే ప్రయత్నం బిజెపి చేస్తున్నదని ఇటువంటి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే బిజెపిని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలో ఉన్న బిజెపి తమ మాట వినని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరుస్తూ తమ ఆధీనంలోకి తీసుకుంటుందని అన్నారు తమ మాట వినని రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు విడుదల చేయకపోవడం గవర్నర్ ద్వారా ఆ ప్రభుత్వాలను అస్థిరపరచడం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం కులం , మతం పేరా రాజకీయాలు చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు అన్నింటిని ప్రైవేటు శక్తులకు అప్పజెప్తూ తమ పదం గడుపుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు ,కార్యదర్శులకు సభ్యులు ఆర్ శ్రీనివాస్, కే గీత, శ్రీ ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్, బాల్‌రెడ్డి,మల్లేష్,ఈశ్వర్, అశోక్ ,శివ వర్మ ,నరసింహ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను ఆదుకోవడంలో రాజకీయ పార్టీలకు బీఆర్ఎస్ ఆదర్శం : బీరం

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



కార్యకర్తలను ఆదుకోవడంలో రాజకీయ పార్టీలకు బీఆర్ఎస్ ఆదర్శమని బీరం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన వాసిమునిషకి బిఆర్ఎస్. పార్టీ పక్షాన మాజీ ఎమ్మెల్యే రెండు లక్షల రూపా యల ఇన్సూరెన్స్ చెక్‌ను అంద జేశారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.యస్ పార్టీలో క్రియాశీలకంగా పని చెయ్యడంతో పాటు సాధారణ సభ్యత్వం తీసు కున్న వారికి ఇన్సూరెన్స్ పథకం మొదట ప్రారంభించిన పార్టీ కూడ బీఆర్‌యస్ పార్టీయే అని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,నాయకులు ,గ్రామ ప్రజలు, అభిమానులు, తదితరులు ,ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని గొరిట తాండాకు చెందిన మూడవ మోహన్ కిడ్నీ సమస్యలతో బాధపడుతూ ఆర్థిక సోమత లేకపోవడంతో సమాచారాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోవడంతో వెంబడే స్పందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి 5 లక్షల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఈ ఎల్‌ఓసిని కాంగ్రెస్ నాయకులు ముసలి దామోదర్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఆముదం పంట పరిశీలన

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని ఆవంచ గ్రామంలో రైతు వేసిన ఆముదం పంటను రావేపు విద్యార్థులతో కలిసి ఏఈఓ సాయిరాం తో కలసి సోమవారం పంటను పరిశీలించారు. నవభారత్ (కోహినూర్) వెరైటీ అయిన ఈ ఆముదం ప్రస్తుతం ప్రస్తుతం ఎలాంటి చీడపీడలు తెగుళ్ల గాని లేకుండా ఆరోగ్యంగా ఉండడం గమనించరు. యాసంగిలో అధిక దిగుబడి పొందడానికి రైతులు ఆముదం పంటను సాగు చేస్తే మేలు మేలు జరుగుతుందని తెలిపారు అలాగే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు. రైతు తాను గత రెండు సంవత్సరాలుగా యాసంగిలో సాగు చేస్తూ అధిక దిగుబడులను పొందుతున్నానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రావేపు విద్యార్థులు జయశ్రీ శ్రీజ సుశ్రుత అంకిత రైతులు ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ- కల్వకుర్తి



మండలంలోని తాండ్ర ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన స్కాన్ లెర్నింగ్ పుస్తకాలను సోమవారం ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు పంపిణీ చేశారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ అల్లాజి, వార్డు సభ్యులు వెంకటయ్య, సుదర్శన్, బాలస్వామి శ్రీను తదితరుల చేతుల మీదుగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పుస్తకాల వల్ల 10వ తరగతి విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 3న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా ఫిబ్రవరి 3న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా నాయకులు నెహ్రూ ప్రసాద్ తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ కు సంబంధించి ప్రశ్న పత్రం విడుదల చేసినట్లు తెలిపారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండల స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు జిల్లా టాలెంట్ టెస్టులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎంఈఓ బాసు నాయక్ కృష్ణ పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రమణ, జైపాల్, రమేష్, శిరీష, భాగ్యలక్ష్మి, అలివేలు, యాదగిరి, శైలజ తదితరులుపాల్గొన్నారు.

నేడు జడ్పీ సర్వసభ సమావేశం

నవతెలంగాణ కందనూలు

ఈ నెల 30 మంగళవారం జిల్లా స్థాయి ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ఉదయం 11:00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని నాగర్ కర్నూల్ జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి ఉష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 11:00 గంటలకు జడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన నాగర్ కర్నూల్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ భవన్ ఎక్స్ఛేంజ్ భవన సమీపంలో గల ఎస్ జే ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రారంభం కానుందని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు సమావేశానికి హాజరుకావాలని కోరుతూ జిల్లా గౌరవ మంత్రివర్యులు, ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీలకు సమావేశం అజెండా అంశాలతో సమాచారం పంపినట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆమె నేడు ఒక ప్రకటనలో కోరారు.

హెల్మెట్లు ప్రతి ఒక్కరూ ధరించాలి : ఎస్సై

నవతెలంగాణ -బిజినేపల్లి

హెల్మెట్లు ప్రతి ఒక్కరు ధరించాలని ఎస్సై రాములు యాదవ్ , ఎస్సై గోపాల్ నాయక్. అన్నారు.ఎస్సై గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలను డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలను తనిఖీ చేసి చలనాలు విధించారు. హెల్మెట్లు ప్రతి ఒక్కరు ధరించాలని సూచించారు. కారు ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు పేపర్లు వెంబడి ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని కావున ఖచ్చితంగా ప్రతి ఒక్క వాహనానికి నెంబర్ ప్లేట్,డ్రైవింగ్ లైసెన్స్,ఆర్‌సి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



కోడేరు : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కోడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలోని ఏఆర్ఐ జమ్ములయకు మెమో రాండం అందజేశారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ కోడేరు మండలం తో పాటు జిల్లాలోని ఉపాధి హామీ పథకం పనుల సమస్యలు క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి పేదల ఇండ్ల నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో డేగ శివయ్య, వీ.రవి, రాములు, పి.రవి, శ్రీను, వెంకటస్వామి, నరసింహ తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం:మంత్రి

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న సీఎం, మంత్రులు మాటల గారడీలు చెప్పి ప్రజల మోసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం కానీ మాటల ప్రభుత్వం కాదని ఇచ్చిన 6 గ్యారంటీల లో రెండు గ్యారెంటీలు నెరవేర్చామని తక్కిన గ్యారంటీలను ఎన్ని కష్టాలు ఉన్న అమలు చేసి తీరుతామని ఎక్సైజ్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పలు గ్రామాలలో తాను మంత్రిగా ఉన్నప్పుడు రూల్ మిషన్ కింద మంజూరు చేయించిన పలు అభివృద్ధి పనులైన ప్రభుత్వ హెల్త్ సెంటర్ మీసేవ కేంద్రాలను, వెటర్నరీ హాస్పిటల్ ,బస్సు సెంటర్లు, వెజిటబుల్ మార్కెట్ లను, ఎంపీడీవో నూతన మీటింగ్ హాలును, గ్రామపంచాయతీ భవనాలను, వృద్ధాప్య ఆశ్రమం, బస్సు షెల్టర్ ను, సావిత్రిబాయి విగ్రహ ఆవిష్కరణ, అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ, పల్లె దవాఖాన ను ప్రారంభించారు. అలాగే అంగన్వాడి సెంటర్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలానికి తాను మంత్రిగా 2017లో ఉన్నప్పుడు 300 కోట్ల విధులతో రూర్బన్ స్కీం కింద 400 పనులకు మంజూరు చేయించగా గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో 30 పనులు మాత్రం ప్రారంభించారని తక్కిన 15.35 కోట్లు వెనక్కి వెళ్ళిపోయా వని దీనికి కారణం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అసమర్థ పరిపాలన జరిగిందని ఆయన అన్నారు. కొత్త సంవత్సరం కొత్త ప్రభుత్వం కోటి ఆశలు కోటి ఆశయాలు తో ప్రజలు తీర్పునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల తీర్పును ఆహ్వానిస్తూ ఇచ్చిన 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు నెరవేర్చమని ఎన్ని కష్టాలు ఉన్నా తక్కిన గ్యాలరీలు అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వానికి 7 లక్షల తో అప్పజెప్పితే 9 నర సంవత్సరాలలో సీఎం కేసీఆర్ 70 వేల లక్షల అప్పుతో అప్పజెప్పారని ఆయన అన్నారు. చివరకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థితికి తెచ్చి ఇచ్చారని ఆయన దుయ్యబడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం నిరంకుశ పాలనను అవలంబిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటి గోడలను బద్దలు కొట్టి ప్రజా ప్రభుత్వాన్ని అందిస్తుందని, ఎన్నికల్లో ఎలా కష్టపడి వినిపించారు అలాగే ఇప్పుడు కూడా గ్రామ గ్రామానికి వెళ్లి వీధి వీధికి వెళ్లి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని గత ప్రభుత్వానికి భిన్నంగా పారదర్శ క%శీ%గా పని చేద్దామని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, సర్పంచులు ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, వి సత్యం, పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాధ బాలస్వామి, ఎంపీటీసీలు రవికుమార్ ,శశికళ శివశంకర్ సింగిల్ విండో అధ్యక్షుడు బుడుగు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ మెరుగు రాజు, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

• ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి



కల్వకుర్తి మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. 75 లక్షలతో చేపట్టమన్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన సోమ వారం సాయంత్రం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నిధుల నుంచి పట్టణం లోని పలు వార్డులలో అభి వృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీలో సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు మంజూరు చేయిస్తానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణాలు పల్లెలు అనే తేడా లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన చెప్పారు.

-చెత్త సేకరణ ఆటోలు ప్రారంభం

మున్సిపాలిటీలో చెత్త సేకరణకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఐదు సిఎన్జి ఆటోలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కాలుష్యం లేకుండా చెత్త సేకరించినందుకు సిఎన్జి ఆటోలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు శనవాజ్ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి, సతీష్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్ ఫీజులను విడుదల చేయాలి

నవ తెలంగాణ కందనూలు



నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు ,ఆశ్రమ పాఠశాలు సంబ ంధించిన మెస్ బిల్లులు సమారు 6,300 కోట్లు పెండింగులో ఉన్నాయి. వాటిని విడుదల చేయలేదు, గత ప్రభుత్వంకు అనేక సందర్భాల్లో విడుదల చేయాలని కోరిన ఫలితం లేకుండా పోయింది. అలాగే గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. వార్డెన్లు అప్పులు తీసుకుని వచ్చి హాస్టల్స్ నడుపుతున్నారు. దీనివల్ల పేద విద్యార్థులు చదువుకుంటున్న వసతిగృహాలకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించడం లేదు. అలాగే గత ఆరు సంవత్సరాల నుండి రాష్ట్రంలో 7200కోట్ల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల కాలేదు. అనేక సార్లు ఉద్యమాలు చేసిన గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ ప్రభుత్వం ఈ బకాయిలు విడుదల చేయాలని వారన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, రామకృష్ణ, నాయకులు రవి, శివ, వినయ్, చందు, అభి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా దరఖాస్తుల పరిశీలనను వేగవంతంచేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - కందనూలు



నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తాహసిల్దార్లను ఆదేశించారు. ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కోసం ఫామ్ 6,7,8 ల ద్వారా అందిన దరఖాస్తుల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతా రామారావులతో కలిసి తాహ సిల్దార్లు ఆర్డీవోలతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లా డుతూ....... 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల బిఎల్‌ఓల వారీగా వచ్చిన ఫారం 6,7,8 దరఖాస్తు ఫారాలు పరిశీలించి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తాహసి ల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.ఈనెల 8వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల కానుందని తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను విడుదల చేసేందుకు తాహసిల్దార్లు దరఖాస్తు ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలో చేరేలా చూడాలన్నారు. నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఆర్డీవోలు, తాహసిల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి ఓటర్ల సవరణ పరిశీలన అధికారి రోల్ అబ్జర్వర్ పర్యటించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు,కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులనువెంటనే పరిష్కరించాలి.

ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.మొత్తం 26 దరఖాస్తులు ప్రజావాణిలో నమోదు అయ్యాయి. ధరణీ సమస్యలపై 21 దరఖాస్తులు వచ్చాయి. పంచాయతీ రాజ్ శాఖ కు 3 దరఖాస్తులు, వైద్య, ఆరోగ్య శాఖకు ఒకటి, ఎస్ పీ డీ సీ ఎల్ శాఖ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరు అయిన వైద్య, ఆరోగ్య శాఖ కు సోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలను జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 05 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

సమన్వయంతో అభివృద్ధికి పాటుపడదాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ -బల్మూరు



అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పాటు పడదామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వేనేపల్లి అరుణ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ మేరకు అభివృద్ధి జరిగిందో ఇప్పుడు ప్రస్తుతమని ఇకనుండి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి జరిగేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సర్వసభ్య సమావేశంలో ప్రతి సమావేశంలో ఎజెండాలోని అంశాలను చదవడం కాకుండా గత సమావేశంలో తీర్మానించిన అభివృద్ధి పరమైన అంశాలు ఏ మేరకు జరిగాయని ముందుగా చర్చించాకే సమావేశం ఎజెండా అంశాలు వారిగా చర్చించాలని సూచించారు. గ్రామ సర్పంచుల పదవీకాలం ముగిస్తుండడంతో వారికి గ్రామ అభివృద్ధికి చేపట్టిన పనులు బిల్లులు ఏమైనా పెండింగ్లో ఉంటే వాటిని పరిశీలించి బిల్లులు అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శివశంకర్ ,తహసిల్దార్ సలీముద్దీన్ ఎంపీడీవో దేవన్న జడ్పిటిసి లక్ష్మమ్మ సర్పంచులు శివశంకర్ దేశ్యానాయక్ శ్రీనివాసులు సహదేవ్ ఎంపీటీసీలు ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ నిర్మాణం ఆగదు

బల్మూరు మండలంలో గతంలో ఏర్పాటు చేసిన విధంగా రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశానికి వచ్చిన ఆయనను బలమూరు గ్రామస్తులు రైతులు కొందరు రిజర్వాయర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరగా, గత ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మించేందుకు కేంద్రం ద్వారా అన్ని అనుమతులు పర్మిషన్లు పొందిందని ఇప్పుడు వద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. రిజర్వాయర్ నిర్మాణం 2.5 టీఎంసీల పరిధికి ప్రభుత్వం ప్రతిపాదనలు జరిపాయని ఈ విధంగా చేస్తే ఎక్కువ మొత్తంలో భూములు కోల్పోతారని తాను స్వయంగా కొంత మొత్తం తగ్గించి రెండు టీఎంసీల పరిధికి పూజించాలని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణంలో ఎక్కువగా సన్న చిన్న కారు దళితులే రైతులుగా ఉన్నారని నాకు తెలుసని అందుకు నష్టపరిహారం ఎక్కువ మొత్తంలో ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. రిజర్వాయర్ నిర్మాణం అనంతరం కూడా వారికి టూరిజం డెవలప్మెంట్ శాఖలో ఉద్యోగాలు కల్పించేందుకు ప్రధాన అవకాశం కల్పించినట్లు వారికి హామీ ఇచ్చారు. తన వంతుగా ప్రస్తుతం చేసేది ఏమీ లేదని రైతులకు తక్కువ శాతం నష్టపు జరిగే విధంగా చూడటమే తన పని అని ఆయన గుర్తు చేశారు.

విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్..

నవ తెలంగాణ- వెల్దండ



వెల్దండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు చికుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహ కులు వెంకటయ్య , ప్రిన్సిపల్ పుష్పలత , రవికిరణ్ తదితరులు ఉన్నారు.

కోడేరు:మండలంలోని మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా ముగిసింది.ముందుగా పరీక్షా పత్రాలని ఎఫ్ ఏ సి హెచ్ ఎం. క్రిష్ణయ్య, జనవిజ్ఞాన వేదిక తాలుకా ప్రదాన కార్యదర్శి రమణ పరీక్షా పత్రాన్ని విడుదల చేశారు.అనంతరం మండల స్థాయి పార్టిసిపెంట్స్ కి ప్రశంసాపత్రాలు బహుకరణ జరిగింది. కార్యక్రమంలో కోడేరు మండలస్థాయి వివిధ హైస్కూల్ ఉపాధ్యాయులు,నాగర్‌కర్నూల్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజేష్ పాల్గొన్నారు.

తెలకపల్లి : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ బహుమతి వచ్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి అకాడమిక్ డైరెక్టర్ కే రఘురాం రెడ్డిలు సోమవారం సాయంత్రం తెలిపారు.ప్రథమ బహు మతులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల నిర్వాహకులు, ప్రిన్సిపాల్, ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

తిమ్మాజిపేట : టాలెంట్ టెస్ట్ పోటీలు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొం దించడానికి దోహదం చేస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ ఇంచార్జి కిరణ్ కుమార్ ఉన్నారు.

విద్యార్థులకు అభినందనలు

తెలకపల్లి : దక్షిణ భారతదేశ శాస్త్ర సాంకేతిక గణిత వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఎంపికైన మండల కేంద్రంలోని కే.కే.రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయి సాత్విక్, రోహిత్ తేజ ల అను సోమవారం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో గైడ్ టీచర్ ఎంపికైన విద్యార్థులు జిల్లా అధికార సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండల కేంద్రంలో ఎంఆర్సి భవనమునందు సోమవారం టీఎస్ యుటిఎఫ్ నూతన మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిందని ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు కృష్ణ, లక్ష్మణ్ పాల్గొని వారి ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా నరసింహ పోల్కంపల్లి ప్రధాన కార్యదర్శిగా జంగయ్య రంగాపూర్, మహిళా కార్యదర్శిగా దీప ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపా ధ్యాయుల యొక్క సమస్యలు ఉంటే పరిష్కరించడంలో ముందు ఉంటామని నిరంతరం పోరాటం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులకు సహకరించి లోబడి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య లింగమయ్య వెంకటయ్య శ్యామలయ్య దుర్గాప్రసాద్ సాయి రమేష్ కిరణ్ భాస్కరరావు ఫెరోజ్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడు మృతి

నవ తెలంగాణ- పెద్ద కొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన దాదిమల్ల కృష్ణయ్య (35) సోమవారం చెట్టుకు ఉరేసుకుని మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై రాజు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. ముష్టిపల్లి గ్రామానికి చెందిన పెద్ద చెన్న య్య కుమారుడు కృష్ణయ్య కు 11 సంవత్సరాల క్రితం గంట్రావుపల్లి గ్రామానికి చెందిన రాధికతో వివాహమైందని, 8 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్ వెళ్లారని , తరచుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవని తెలిపారు పెద్దల సమక్షంలో పరిష్కరించుకునేవారని ఇటీవలే సొంత గ్రామం అయిన ముష్టి పెళ్లికి వచ్చి ఇక్కడే ఉన్నారని భార్య భర్తల మధ్య గొడవలు జరగడంతో ఆదివారం రాత్రి అందరితో కలిసి ఇంట్లోనే నిద్రించాడని, మనస్థాపాన్ని గురై ఆదివారం అర్ధరాత్రి ఇంటి నుండి వెళ్ళిపోయి సోమ వారం ఉదయం తన వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెం దాడని ఎస్సై రాజు తెలిపారు. మృతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారని, తండ్రి పెద్ద చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా కొడిదల రామును ప్రకటించాలి..

నవ తెలంగాణ - కోడేరు/ బిజినేపల్లి

తెలంగాణ ఉద్యమం తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న కొడిదల రాముకు ఎస్సీ నాగర్ కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని మదాసి కురువ నాగర్ కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు వస్పరి రాము ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుట్ట రాము డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చామంతి రాజు, ఎలకంటి మహేష్, విష్ణు, లోకేష్, బండారి విష్ణు ఉన్నారు.

రెడ్ క్రాస్ ద్వారా అందిస్తున్న సేవలు విలువైనవి

కందనూలు : నాగర్ కర్నూల్: రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్ భవన పనులను పరిశీలిస్తున్న నాగర్ కర్నూల్ శాసన సభ్యులు డా. కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి, సేవలు అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీధర్, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ డి.కుమార్, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు కృష్ణ రావు, మున్సిపల్ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ బస్సు కంట్రోలర్

పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ మండలం ఏనమన్ బేట్ల గ్రామానికి చెందిన పి శాంతమ్మ అనే మహిళ సోమవారం హైదరాబాదులో ఉండే తన కొడుకుల దగ్గరికి వెళ్లి 25 వేల నగదు డబ్బును తీసుకొని బ్యాగులో పెట్టుకొని హెచ్ టు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ నాగర్ కర్నూల్ బస్టాండ్ లో మూత్రం విసర్జనకు వెళ్లగా ఆర్టీసీ బస్సు వెళ్లి పోయింది. దీని గమనించిన శాం తమ్మ అక్కడి కంట్రోలర్ కు చెప్పగా ఆయన స్పందించి పెద్దకొత్తపల్లి కంట్రోలర్ ఎస్ నిరంజన్ కు ఫోను ద్వారా తెలియజేశారు. వెంటనే స్పందించిన నిరంజన్ బస్సులో ఉన్న బ్యాగును అలాగే భద్రపరిచి శాంతమ్మ వచ్చిన తర్వాత బ్యాగులోని డబ్బును చూసి బ్యాగును 25 వేల రూపాయల నగదు డబ్బులను శాంతమ్మకు అందజేశారు.



అలంపూర్ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

ఉండవల్లి : మండలంలోని పలాభివృద్ధి కార్యక్రమాల్లో ఉమ్మడి ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో పాలుపంచుకొని కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేశారు. సోమవారం మండలంలోని బొంకూరు ఉన్నత పాఠశాలలో రూ.23 లక్షల 50 వేల నిధులతో పాఠశాల గదులు, ప్రహరీని ప్రారంభించారు. పల్లె దవాఖానలో రూ.20 లక్షలతో నూతన భవనాన్ని ప్రారంభించారు. మినీ పాడు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని రూ.20 లక్షలతో ప్రారంభించారు. అలంపూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.స్థానిక ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ. ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి సహకారంతో అలంపూరు నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని నియోజవర్గాన్ని ఇంకా వివిధ అభివృద్ధి చేసేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజాప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

విశ్రాంత జీవితానికి పీఎఫ్ భరోసా

- పీఎఫ్ నోడల్ ఆఫీసర్ రమేష్ చావా



అలంపూర్ : ఉద్యోగుల రిటైర్మెంట్ తర్వాత మిగతా విశ్రాంత జీవితానికి ప్రావిడెంట్ ఫండ్ సంస్థ ఆసరాగా నిలిచి భరోసానిస్తుందని జోగులాంబ గద్వాల జిల్లా పీఎఫ్ నోడల్ ఆఫీసర్ రమేష్ చావా అన్నారు. పీఎఫ్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 'నిధి ఆప్కే నిక్కట్ 2.0' కార్యక్రమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అలంపూర్ మాంటిస్సోరి స్కూల్ లో పీఎఫ్ ఖాతాదారుల సమస్యలపై సదస్సు నిర్వహించారు. భవిష్య నిధి పథకం సభ్యులకు సామాజిక భద్రత కల్పించడంలో ఇది సహాయపడుతుందని తెలిపారు. అనంతరం పలు సమస్యలపై అవగాహన కల్పిస్తూ పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈపీఎఫ్ యాక్ట్, పలురకాల పెన్షన్లు, ఈడీఎల్ఐ ఇన్సూరెన్స్ గురించి సభ్యులకు అవగాహన కల్పించి, ఆన్‌లైన్ లో సభ్యుల జీవన్ ప్రమాణ్ పంపించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది విక్రత్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం : రంజిత్



గట్టు : జోగులాంబ గద్వాల్ జిల్లా కార్యాలయంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ ఆధ్వర్యంలో గట్టు మండలం కమిటీతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితిని ప్రజల్లో బలోపేతం చేసే విధంగా పనిచేయాలని,ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే విషయమై గ్రామ కమిటీ నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సమావేశంలో,జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,మండల కమిటీ నాయకులు,యువ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంకు అభినందనలు



- తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్

జోగులాంబ గద్వాల: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి కోదండరాంను శాసనమండలికి ఎమ్మెల్సీ దక్కించుకున్నందుకు తెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లా ఆలూరు ప్రకాష్ గౌడ్ హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ కోదండరామ్ కలిసి అభినందనలు తెలిపారు అనంతరం చిన్న నీటిపారుదల నిర్వాసితుల సమస్యల కోదండరాం సార్ దృష్టికి తీసుకురావడం జరిగింది కోదండరాం సార్ అందుకు స్పందించిన విషయం సుదీర్ఘంగా చర్చించిన్నారు నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు చిన్నపల్లి భూ నిర్వాసితుల గోపాల్ రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి : రైతులు

ఉండవల్లి : వీ కేర్ సీడ్ కంపెనీ నుంచి ఇతర రాష్ట్రాలకు విత్తనాలు సరఫరా చేసేందుకు కేంద్రికృతమై ఉన్నదని, అట్టి సీడ్ కంపెనీ నుంచి సోయాబీన్ ఇతర విత్తనాల ప్యాక్ చేసి ఇతర రాష్ట్రాలకు సీడు పంపే ఏర్పాట్లు వసుల్లో కంపెనీ యజమాన్యం చొరవ చూపుతున్నారు. ఉండవల్లి మండల పరిధిలోని 44వ జాతీయ రహదారి సమీపంలో వెలసిన వీ కేర్ సీడ్ కంపెనీ యజమాన్యము ఆడించిన పాటిల సాట్ సీడ్ విత్తనాలపాక్‌కెట్లు సిబీ పాస్ చేసుకుంటున్నారని విమర్శలు లేవనెత్తారు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో మండల స్థాయి అధికారులు మామూళ్ల అలవాటు పడి పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సీడ్ పరిశీలన చేసి నాణ్యమైన విత్తనాలు అందించాలని రైతులు కోరుతున్నారు.

నేడు గట్టు మండల సర్వసభ్య సమావేశం

గట్టు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10:30 కు గట్టు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు. ఎంపీపీ విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. సమావేశంలో ఈ నెల 31వ తేదీకి సర్పంచ్ కాలం ఉయిపోతుండడంతో సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్, మండల అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

లంచం తీసుకుంటూ.. పట్టుబడ్డ లైన్‌మెన్



అయిజ : మండల కేంద్రంలో సర్వే నెంబర్ 733లో కొన్న ప్లాట్ లోని పోల్ తీసుకునేందుకు వీరేష్ అనే వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు సాయంత్రం 6గం టల సమయంలో వీరేష్ అనే వ్యక్తి నుంచి రూ. 25వేలు అడుగగా రూ.20వేలు అపోలో ఫార్మసీ సమీపంలో లంచం తీసుకుం టుండగా రెడ్ హ్యాం డెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీబీ అధికారి హరి కృష్ణ గౌడ్ తెలిపారు. కేసు నమోదు చేసి మంగళవారం హైదరాబాద్ లోని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.ఏ ప్రభుత్వ శాఖ వారైనా ప్రజలను ఇబ్బంది పెడుతూ లంచం అడిగితే 1064 నెంబర్కు కాల్ చేసి సంప్రదించాలని, లంచం అడిగేవారిని పట్టించేందుకు ఏసీబీ హెచ్చరించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

జోగులాంబ-గద్వాల

మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

బాధితులు తమ సమస్యలను నిర్భయంగా తెలిపాలి : అదనపు ఎస్పీ



జోగులాంబ గద్వాల : బాధితులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎన్.రవి అన్నారు. శాంతి భద్రతలకు సంబంధించిన స్వేచ్ఛగా బాధితులు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 08 మంది ఫిర్యాదుదారుల నుంచి అదనపు ఎస్పీ గారు స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, బాధితుల ఫిర్యాదులను, వేగంగా పరిష్కరించాలని అన్నారు.అలాగే సునిశితమైన అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని, పోలీసు అధికారులను అదనపు ఎస్పీ గారు ఆదేశించారు.

కార్యకర్తలే.. పార్టీకి పట్టుగొమ్మలు : ఎమ్మెల్యే

- బీఆర్ఎస్ పార్టీ కి బలం, బలగం ,దళం కార్యకర్తలు
- పార్లమెంటు ఎన్నికల నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, గద్వాల ఎమ్మెల్యే
- పదేళ్లలో కేసీఆర్ వల్లనే అభివృద్ధి సాధ్యమైనది

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీ పట్టుగొమ్మలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు, శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి ముఖ్యఅతిథిగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అదేవిధంగా అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేసుకోవడం జరిగింది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తొలి సీఎం కేసీఆర్ గారు ముఖ్యంగా మూడోసారి విజయం సాధిస్తారని భావించాం. అనుకున్నంత స్థానాలు రాకపోవడం వల్ల స్వల్ప మెజార్టీ తో కొన్నిచోట్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఓటమి కావడం జరిగింది. గద్వాల్లో నా గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి కార్యకర్త, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. త్వరలో పార్లమెంటు ఎన్నికల్లో కూడా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల వలె పనిచేసి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. త్వరలో జరిగే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది 60 ఏళ్ల పాటు సాధ్యం కాని అభివృద్ధి కేసీఆర్ పాలనలో పదేళ్లలో సాధ్యం చేసి ప్రజలకు అందించిన ఏకైక నాయకుడు కేసీఆర్‌ని గర్వంగా చెప్పారు. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి కార్యక్రమాలు ,సంక్షేమ పథకాలను కేసీఆర్ దూర దృష్టితో ఆలోచించి ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు విరస్మాయం నిలిచిపోతాయని, అద్భుతమైన అభివృద్ధి ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు తిరిగి చూసేలా అభివృద్ధి సాధ్యమైందని తెలి పారు. ప్రజలకు నాయకులకు మధ్య సమన్వయం లోపించడం వల్ల బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందన్నారు. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజ లకు చేరిన ప్రజలకు ప్రభుత్వానికి మధ్యవర్తి లేకుండా సంక్షేమ పథకాలు అందడం వల్ల ప్రజలతో సమన్వయం కొరవడి కొంత ఇబ్బంది కలిగిందని ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా దిద్దు పెడతామని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పడం జరిగిందని, వాటిని అమలు చేయకుంటే ప్రజల పక్షాన పోరాటం చేసే విధంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేయడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు 420 హామీలను అమలు చేసే విధంగా ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు,



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీలు ప్రతాప్ విజయ్ రాజారెడ్డి,మనోరమ్మ, జెడ్పీటీసీలు పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు వీరన్న, వైస్ చైర్మన్ బాబర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, చెన్నయ్య, పటేల్ ప్రభాకర్ రెడ్డి, జంబు రామన్ గౌడు, కోటిగుల్ల సలాం, మధుసూదన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ తిమ్మారెడ్డి, వెంకటేష్, అన్ని మండల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, రాముడు, డీ.ఆర్ విజయ్ ,రామకృష్ణ రెడ్డి, ఉరుకుందు, వెంకట్రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యం రెడ్డి, సీతారాం రెడ్డి విక్రమ్ సింహారెడ్డి, శేషం పల్లి నర్సింహులు, మహేశ్వర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, అజయ్ , చంద్రశేఖర్, నరసింహ రెడ్డి, డీలర్ శ్రీధర్ , నరేష్, శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి , అన్ని మండల యూత్ అధ్యక్షులు కార్యదర్శ సభ్యులు, మహిళలు, నాయకులు ,కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల డిపో బస్సులు లేకా.. కర్ణాటక బస్సులోకి విద్యార్థులు

- బల్గేరా నుంచి ఐజకు ఇలా కర్ణాటక బస్సుల్లో విద్యార్థులు



నవతెలంగాణ - గట్టు

మండలం నుంచి వివిధ గ్రామాల నుంచి విద్యార్థులకు గద్వాల్ డిపో బస్సులు లేక ఇలా కర్ణాటక బస్సుల్లో ప్రతిరోజు ఫార్టీలు పెట్టుకొని కొంతమందివిద్యార్థులు బదులకు మరియు కాలేజీలకు వెళ్తున్న విద్యార్థులు.బల్గేరా నుంచి అయిజ , గద్వాలకు చదువుకోడానికి పోవడానికి గట్టు మండల చుట్టుపక్కల ఉన్న గ్రామాల విద్యార్థులకు బస్సులు లేక ప్రైవేట్ వాహనాలు మరియు కర్ణాటక బస్సులకు ఫార్టీలు పెట్టుకొని ఎంతో మంది విద్యార్థులు మాత్రమే బడులకు, కాలేజీలకు వెళ్తారు. మిగతా విద్యార్థులు ఇలా ప్రైవేట్ వాహనాలు, కర్ణాటక బస్సులకు ఫార్టీలు పెట్టుకొనే విద్యార్థులు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, బడు లు, కాలేజీలకు వెళ్లకుండా ఇంటి దగ్గరనే కూలీనాలీ పోయి మధ్యలో చదువుకునే మధ్య లోనే ఆపేస్తున్నారు గట్టు మండలం విద్యార్థులు. అంతే కాకుండా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడమువల్లకే.. బల్గేరా నుంచి ఐజ శాంతినగర్ కర్నూల్ గద్వాలకు వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలు లేక కర్ణాటక వాహనాలు పైన వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది మళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ గ్రామాల నుంచి దాదాపు ఐజా గద్వాల్ కర్నూల్ తదితర పట్టణాలకు వెళ్లాలంటే ప్రైవేటు వాహనాల్లోనే వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది.ఇక్కడ గద్వాల డిపో బస్సు రోజుకి ఒకసారి లేక రెండుసార్లు మాత్రమే వెళ్తుంది అది కూడా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుంది ఇలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఫ్రీ సౌకర్యం ఎవరికి చెందు తుందో అర్థం కాని పరిస్థితి ఉంది. కనుక ఇక్కడ పలికేరా మాచర్ల ఇందువాసి తదితర గ్రామాల నుంచి రోజు వందల మంది పైగా ఇతర గ్రామాలకు మహిళలు, విద్యార్థులు పాఠశాలలు, కాలేజీలో సొంత పనుల నిమిత్తం ఎంతోమంది వెళ్తా ఉంటారని, కానీ ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బస్సులు లేకపోవడం వల్ల ఇతర ప్రైవేటు వాహనాలను ఎక్కిపోయే పరిస్థితి వస్తుంది. కనుక అధికారులు స్పందించి గద్వాల్ డిపో బస్సులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మండల ప్రజలు కోరుతున్నారు.

సూచిక బోర్డు ఏర్పాటు

- స్వామి వివేకానంద యూత్



నవతెలంగాణ - అయిజ

అయిజ మున్సిపాలిటీ మేడికొండ వార్డులో ఫ్లెక్సీ బోర్డ్ (సూచిక బోర్డు)ని ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద యూత్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూచిక బోర్డు లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంత్రాలయం, నాగులదిన్నె,ఎమ్మిగనూరు, ఆదోని ,బళ్లారి ,తదితర ప్రాంతాలకు వెళ్లే వాహన దారులకు చౌరస్తాలో దిక్కుల బోర్డ్ లేక ఇబ్బంది పడుతున్న విషయం కొద్ది రోజులు క్రితం సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు మల్లికార్జున, మేడికొండ మాజీ సర్పంచ్ వెంకటేశ్ , బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అశ్వ మారెప్ప మరియు వారి మిత్రబృందం స్వామి వివేకానంద యూత్ సభ్యులు,మహేంద్ర మాజీ కౌన్సిలర్, చాకలి విరేష్, వి.వీరేష్,అనిల్, ముగ్గురాస్‌లి అంజి,రవి,టిఫిన్ సెంటర్ అంజి,గోపాల్, తదితరులు కలిసి సూచిక బోర్డు ను ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు



అలంపూర్ : అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సోమవారం కలెక్టర్ బీ.ఎం. సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉండవల్లి మండల పరిధిలోని కల్లకుల కేజీబీవీ పాఠశాల భవనమును వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గత శనివారం కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి అధికారికంగా ప్రారంభించారని, అదే రోజు ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ హరిచంద్ర నాయుడు బేగం లు మంత్రి ప్రారంభించిన కేజీబీవీ భవనమును తిరిగి రెండోసారి ప్రారంభించి అవమానపరిచారని విమర్శించారు. ఒకసారి ప్రారంభించిన భవనమును రెండోసారి ప్రారంభించిన దళిత మంత్రిని, దళితజాతిని ఉండవల్లి జెడ్పీటీసీ రాములమ్మ, ఎంపీపీ బీసమ్మలను అగౌరవపరిచారు, నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండానే ప్రారంభిస్తున్నారని విమర్శించారు.ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ హరిచంద్ర నాయుడు బేగం లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్, ఎంపీపీ బేగంగోకారి, జెడ్పీటీసీ రాములమ్మ, వడ్డేపల్లి జెడ్పీటీసీ కాశాపోగు రాజు, కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, తేజ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : జిల్లాలో ప్రజావాణికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా తహసీల్దార్లు, అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో వివిధ ప్రాంతాల నుండి ధరణి కి సంబంధించి 5, భూ సమస్యలపై 45, ఆసరా పెన్షన్ల 3 ,మరియు ఇతర సమస్యలకు సంబంధించి 21, మొత్తం 74 దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఆన్ లైన్ చేసి దరఖాస్తుదారులకు రశీదులు అందజేయాలని అన్నారు.వచ్చిన దరఖాస్తులను పది రోజుల్లో క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేసిన తర్వాత సంబంధిత అధికారికి వాటిని పంపించాలని అన్నారు. జిల్లాలో వడ్డేపల్లి మండలంలో భూసమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయని, ఐజిల్లాలోని మనగాల గ్రామంలో గౌరెల పంపిణీ, రాజోళి మండలం ముండ్లదిన్నె గ్రామంలో భూ ఆక్రమణ కేసులపై ప్రజల నుండి ఫిర్యాదులు అందాయని తెలిపారు . శాఖల వారిగా ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయని , ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని, వచ్చిన దరఖాస్తులను ఎలా పరిష్కరిస్తున్నారని, ఎన్నింటిని పరిష్కరించారో రిపోర్ట్ అందజేయాలన్నారు. తాహసీల్దార్ స్థాయిలో ఎటువంటి ఫిర్యాదులు పెండింగ్ లో ఉండకుండా చూడాలన్నారు. వచ్చిన దరఖాస్తులను తేదీల వారీగా ,శాఖల వారిగా రిజిస్టర్ లో నమోదు చేసి దరఖాస్తుదారులకు రశీదు అందజేయాలన్నారు. గొర్రెల పంపిణీపై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని, దీనిపై ఇప్పటికి తెలిసినా సమాచారం ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ అధికారికి ఆదేశించారు. పెన్షన్ కు సంబంధించి వేరే కౌంటర్ ఏర్పాటు చేసి పెన్షన్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. ధరణి పై ఉన్న సమస్యలను పూర్తి చేయాలన్నారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువ వస్తున్నందున సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్లు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా లో 18 సం. లోపు ఆడపిల్లలకు, 21 సం. లోపు మగపిల్లలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అని కలెక్టర్ బీ ఎం సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని సమీకృత కార్యాలయాల సమావేశ హాల్లో ఎంవీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో "వద్దు మాకు పెళ్లి, బడికే పోతాం మేం" అనే పోస్టర్ ను అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వారి తల్లి తండ్రులపై , వారికి సహకరించిన, ప్రోత్సహించిన ,పెళ్లి చేసుకున్న వరుడు శిక్షకు అర్హులన్నారు. ఇందుకుగాను 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, లక్షరూపాయల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. అటువంటి కేసులు ఏమైనా మీ దృష్టికి వస్తే పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డి పి ఆర్ ఓ చెన్నమ్మ జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఎంవి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎం. సాయికుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మండల స్థాయి .. ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ విజేతలు

- హిందూజ. మొదటగా బహుమతి
- గట్టు గురుకుల రెండవ బహుమతి ఈరమ్మ మాచర్ల



గట్టు: మండల కేంద్రం లో జడ్.పి.హెచ్.ఎస్ లో మండల స్థాయి స్పెల్ విజార్డ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని ఉన్న ప్రతి పాఠశాల నుంచి ఎనిమిది తరగతి తొమ్మిదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. అందులోని గురుకుల పాఠశాల విద్యార్థి మొదటి బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ మాచర్ల పాఠశాల వీరమ్మ సెకండ్ బహుమతిగా ఎన్నికయ్యారు. ఈ స్పెల్ విజార్డ్ పోటీలలో వీరు ఈనెల 13వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు హాజరవుతారు ఈ కార్యక్రమంలో గట్టు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఓబులేష్, రాజేష్,జిన్నప్ప నర్సింహగౌడ్, రఘు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
మంగళవారం | జనవరి 30, 2024 | www.navatelangana.com

స్వచ్ఛత పరిశుభ్రతను పాటించాలి

• నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నవతెలంగాణ- కోస్గి

మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల పరిధిలో స్వచ్ఛత పరిశుభ్రతను పాటించేలా చర్యలు చేపట్టాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని వార్డులలో ఆకస్మికంగా సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాలయం చౌరస్తా నుంచి సయ్యద్ పహాడ్ దర్గా వరకు ఉన్న రోడ్డు వెడల్పులకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను వేగంగా నిర్మించాలన్నారు. బీసీ కాలనీలోని పంచతంత్ర పార్కును సందర్శించారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ను ఆదేశించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్ తో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈలు సిబ్బంది ఉన్నారు.

'విద్యుత్ సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తా'

నవతెలంగాణ - అయిజ



అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని సోమవారం రోజున పలు విద్యుత్ సమస్యల విషయంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు విద్యుత్ జిల్లా అధికారి భాస్కర్ పర్యవేక్షణ పలు సమస్యలపై వారం రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని విద్యుత్ సమస్యలపై మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్. ఆదేశాల మేరకు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి.దగ్గరుండి పర్యవేక్షించారు. అధికారులకు విన్నవించుకోగా వారం రోజుల్లో పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకొని కొత్త ట్రాన్స్‌ఫారం సమస్యను పరిష్కరిస్తామని అధికారులు అన్నారు. మున్సిపాలిటీలోని ఏక్లాస్ పురం రోడ్ లో ఉన్నటువంటి బీసీ కాలనీకి ఒక ట్రాన్స్‌ఫార్మర్ కొత్త లైన్ వేయడానికి జిల్లా అధికారి ఎస్సీ మరియు ఏడి గోవింద్ ఏఈ వచ్చి పరిశీలించారు. మూడు రోజుల్లో ఒక కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మరియు ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని 19వ వార్డు నందు ట్రాన్స్‌ఫార్మర్ ప్రధాన రహదారిపై ఉన్నటువంటి 10 ఐరన్ పోల్స్ మరియు మడ్డిగుంత ట్రాన్ఫార్మర్ ని పూర్తిగా తొలగించి కొత్తగా కాంక్రీట్ పిల్లర్స్ వేసి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తూ మరియు భరత్ నగర్ లోని 8 వార్డు నందు లో వోల్టేజ్ కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నా సందర్భంలో కొత్త లైన్ వారం రోజుల్లో వేయాలని ఏడి ని ఏఈ ని ఆదేశించారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెలో అంగన్‌వాడీలు, ఆశాలు వివిధ పథకాల ద్వారా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.వెంకట్రామ రెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రామ్ అన్నారు. పథకంలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మికులకు నష్టం కల్గించే 4 కార్మిక కోడ్లు రద్దు చేయలని కోరుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని డిఎం అండ్ హెచ్ఓ సౌభాగ్యవతికి డిడబ్ల్యూఓ వేణుగోపాల్ కు సమ్మె నోటీసులు అందజేశారు.

స్టాఫ్ నర్సుకు లావణ్య ఎంపిక

నవ తెలంగాణ - ఊట్కూ ర్



మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన లావణ్య స్టాఫ్ నర్సా ఎంపిక కావడం పట్ల కొత్తపల్లి గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు దాదాపు 2013 సంవ త్సరం కాలం నుండి ఇంతవరకు గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ఎవరు లేరని మొదటిసారిగా స్టాఫ్ నర్స్ గా లావణ్య ఎంపిక కావటం పట్ల గ్రామస్తులు ఆమెను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు

ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ప్రారంభోత్సవం



నవ తెలంగాణ- మరికల్

మరికల్ మండల పరిధిలోని కన్మనూరు గ్రామంలో సోమవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మొట్టమొదటిది ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను నారాయణపేట జిల్లా మరికల్ మండలం కన్మనూరు గ్రామంలో నిర్మించడం జరిగిందని పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాసరెడ్డి అన్నారు. కన్మనూరు గ్రామంలో ఎంపీ లాండ్స్ నుంచి 50 లక్షల నిధులతో నిర్మించిన ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను మక్తల్, నారాయణపేట శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, చిట్టెం పర్ణిక రెడ్డి, గ్రామ సర్పంచ్ శర చంద్ర రెడ్డిలతో కలిసి ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శరత్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను కన్మనూర్ గ్రామంలో నిర్మించడం జరిగిందని అన్నారు. ఆయుర్వేదంలో అన్ని రోగాలకు నయం చేయడానికి అన్ని మందులు దొరుకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ అదనపు సంచాలకులు వసంతరావు,అదనపు సంచాలకులు హోమియోపతి డాక్టర్ పరమేశ్వర్ నాయక్, లింగరాజు ఆర్ డిడి హేమలత, జిల్లా ఇన్చార్జ్ వైద్యాధికారి రఘు కుమార్, కన్మనూర్ ఆసుపత్రి డాక్టర్ మహేందర్, రాజేందర్, ఫార్మసిస్టులు రుక్మిణీదేవి, గణేష్, కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ గణేష్ రెడ్డి, సూర్య మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, గ్రామ నాయకులు తిమ్మారెడ్డి, వెంకట్ రెడ్డి, ఎర్ర దామోదర్ రెడ్డి, రవి, మరికల్ మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు బి వీరన్న సీనియర్ నాయకురాలు వినీతమ్మ, సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ కాటే కొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యేలు వినతిపత్రం అందజేత

నవ తెలంగాణ- ఊట్కూ ర్



నారాయణపేట కొడంగల్ మక్తల్ నియోజకవర్గం లలో కరువు పీడిత ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు హైదరాబాద్ లోని అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సాగునీరు ఆయ కట్టు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు,ఎమ్మెల్యేలు వంశి చంద్‌రెడ్డి మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,నారాయణపేట , పర్ణిక రెడ్డి మహబూబ్నగర్ ,ఎమ్మెల్యే యేన్నే శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర , మధుసూదన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు శివకుమార్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు నారాయణ పేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో నెంబర్ 69 కు అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 23 05 2014 అనుమతించింది అయితే ఇరిగేషన్ ప్రాజెక్టుకు అన్ని విధాల అనుమతులు ఉన్న గత తెరస ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వెంటనే ఎత్తిపోతల పథకాన్ని పునరుద్దించాలని కోరారు.

ఫోక్సో కేసులో నేరస్తునికి 20సం జైలు శిక్ష

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్



ఫోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 15 వేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.కేసు వివరాలు పరిశీలించగా మాగనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 23 నవంబర్ 2022 న మాగనూరు మండలం, నేరేడ్గం గ్రామానికి చెందిన కర్రే మొల్ల బాలరాజు తండ్రి కర్రే మొల్ల బాబు 22 సం అనే వ్యక్తి 9వ తరగతి చదువుతున్న తన కూతురు మైనర్ బాలికను అపహరించుకొని పోయి పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినాడని తల్లి ఫిర్యాదు పై మాగనూరు అప్పటి ఎస్సై నరేందర్ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా అప్పటి మక్తల్ సీఐ సీతయ్య కేసును ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునిపై పిడిజె కోర్టులో చార్జిషీట్ వేయగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళి కృష్ణ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, లు కోర్టు లైజన్ ఆఫీసర్ బాలకృష్ణ, కోర్టు డ్యూటీ ఆఫీసర్ల సహాయంతో 15 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా సోమవారం జిల్లా సెషన్స్ జడ్జి ఎండి రఫీ నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 15 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి 5 లక్షల రూపాయలు పరిహారము ప్రభుత్వం చెల్లించవలసిందిగా తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన అప్పటి మక్తల్ సీఐ సీతయ్య, అప్పటి ఎస్సై నరేందర్, మరియు సిఐ రామ్ లాల్, ఎస్సై మల్లేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీకృష్ణ, ఆకుల బలప్ప, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ బాలకృష్ణ, కోర్టు కానిస్టేబుల్స్ విజయ్ కుమార్, రవీందర్ పిసిలను ఎస్పీ అభినందించారు. త్వరలో వారికి రివార్డ్స్ అందజేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

ఇండ్లు- ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులివ్వాలి



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్ ఏ

అర్హులైన పేదలకు ఇల్లు, ఇల్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయ ఏవో నర్సింగరావ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాల కొరకు తీసుకున్న దరఖాస్తులు వెంటనే పరిశీలించి అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరియు గ్రామీణ ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పేరుకు పోయిన భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, జిల్లా నాయకులు శివకుమార్, బాలకృష్ణ, సుదర్శన్,నర్సిములు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ - మరికల్



మరికల్ మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి భూమి పూజ చేశారు. సోమవారం సాయంత్రం వెంకటాపూర్ గ్రామానికి ఎమ్మెల్యే భూమి పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అన్ని హంగులతో గడువులోగా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆర్ ఐ శ్రీశైలం, గ్రామ సర్పంచి కళావతమ్మ ఉప సర్పంచ్ వీర్ కుమార్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు విజయ రెడ్డి, వరదారెడ్డి, లాల్ కృష్ణ, వెంకట్ రెడ్డి, వీరారెడ్డి, భీమన్న, యుగంధర్ రెడ్డి, కొండారెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి వీరన్న పట్టణ అధ్యక్షులు హరీష్ ,సూర్య మోహన్ రెడ్డి, పి రఘు, పి సత్తయ్య, ట్రైసస్ రఘు ,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్



నారాయణపేట టౌన్ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరిం చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ప్రజా వాణి లో 9 మంది తమ భూ సమస్యలను పరిష్కరి ంచాలని కోరుతూ సమర్పించిన అర్జీలు మహ బూబ్ నగర్ కలెక్టరేట్ ద్వారా నారాయణపేట ప్రజా వాణి విభాగానికి రిజిస్టర్ పోస్టు ద్వారా రాగా, ఆ 9 మందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు ఇక్కడి సిబ్బంది సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి పిలిపించారు. ఆ 9 మందిలో 8 మంది ఫిర్యాదు దారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్వయంగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి కి 6 ఫిర్యాదులు : డిసిఆర్బి డిఎస్పి

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్



సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి ప్రజావాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు డిసిఆర్బి డిఎస్పి వెంకటేశ్వరరావు ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు.మొత్తం జిల్లాలో బాధితుల నుండి 6 ఫిర్యాదులు వచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. స్వీకరించిన వాటిని డిసిఆర్బి డిఎస్పి వెంకటేశ్వరరావు పరిశీలించిన తర్వాత వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్ఐ లకు ఫోన్లో మాట్లాడి వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారంగా పరిశీలించవలసిందిగా కోరారు.బాధితులు తీసుకొవచ్చే ఎటువంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని తెలిపారు.ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే పెండింగ్ కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని బాధితులకు ఎప్పటికప్పుడు తెలుపుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు.పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

గ్రామపంచాయతీ కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ- ఊట్కూ ర్



మక్తల్ మండల పరిధిలోని సంగం బండ గ్రామంలో సోమవారం అంగన్వాడి సెంటర్ గ్రామపంచాయతీ కార్యాలయంను మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు బికేఆర్ ఫౌండర్ బాలకృష్ణారెడ్డి లక్ష్మారెడ్డి గోపాల్ రెడ్డి గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఊట్కూర్;వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సి వుంటుందని లేదంటే జరిమానా తప్పదని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి వాహనదారులకు సూచించారు. సోమవారం మక్తల్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాల తనిఖీలు నిర్వహించారు.చాలామంది వాహనదారులు నెంబర్ ప్లేట్ లేకుండా,హెల్మెట్ ధరించకుండా,మైనర్ డ్రైవింగ్ చేస్తూ, త్రిబుల్ రైడింగ్ చేస్తూ,రష్ డ్రైవింగ్ చేస్తూ, రోడ్డుపైన పార్కింగ్ చేస్తున్నవారికి పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ కేవలం వాహనదారులకు జరిమానాలు విధించడం పోలీసుల లక్ష్యం కాదని ప్రతి వాహనదారుడు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడము ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి వాహనదారుడు తప్పక పాటించాలని. అలాగే నిబంధనలు పాటించని వాహన దారులకు జరిమానాలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీసులు పాల్గొన్నారు.

గ్రామాలలో పరిశుద్ధ పనులు

నవ తెలంగాణ - ఊట్కూ ర్



ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో రమేష్ కుమార్ అన్నారు.గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ కింద పరిశుద్ధ పనులు కొనసాగుతున్నాయని ఎంపీడీవో రమేష్ కుమార్ సోమవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ తెలిపారు మండలంలోని ఓబ్లా పూర్ తిప్రస్ పల్లి పెద్ద పొర్ల గ్రామాలలో సోమవారం మురికి కాలువ పరిశుద్ధ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు మూడు రోజులపాటు మురికి కాలువ పరిశుద్ధ పనులు కొనసాగుతాయన్నారు ఎప్పటికప్పుడు పంచాయత్ కార్యదర్శి లతోపాటు మండల అధికారులు పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు ప్రతి గ్రామంలో శుభ్రత పాటించాలని శుభ్రతలో ఆదర్శ గ్రామాలుగా నిలవాలని సూచించారు వీటి కోసం గ్రామంలో ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతమంది ఉన్నారు

పాలమూరు న్యాయ యాత్ర విజయవంతం చేయండి



క్రిష్ణా;క్రిష్ణా మండలం నుంచి ప్రారంభించే పాలమూరు న్యాయ యాత్రను విజయవంతం చేయాలని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లే సురేష్ కోరారు.సోమవారం మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్‌రెడ్డి పాలమూరు ప్రగతి కోసం ఇదే నెల 31న బుధవారం నాడు తలపెట్టినా పాలమూరు న్యాయ పాదయా త్రను క్రిష్ణా మండల కేంద్రంలోని శ్రీ క్షిరాలింగేశ్వర దేవస్థానం ఉదయం 7 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి హిందూ పూర్,కున్సీ,అలంపలి గ్రామాల నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారని కావున మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయ కులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు అన్వర్, సబ్జార్ అలీ, యూత్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ షేక్ సర్ఫరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ మండల తాసిల్దార్ కు వినతి

నవతెలంగాణ - ధన్వాడ



గున్ముకుల గ్రామంలోని నల్లచెరువుకు వెళ్లే రహదారిలో గల భూమిని గ్రామానికి చెందిన కొందరు కబ్జా గురి చేశారని ఆరోపణలు చేస్తూ గ్రామానికి చెందిన గురుముఖుల యువజన సేవా సంఘం అధ్యక్షులు ఆర్. రాజు ఆధ్వర్యంలో ధన్వాడ మండల తాసిల్దార్ సింధుజకు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలోని నల్లచెరువు వెళ్లే రహదారిని కబ్జాకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన తాసిల్దార్ని కోరారు అనంతరం సర్వే చేసి హద్దులు చూపించాలన్ని మండల తాసిల్దార్ను కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకట్ రాములు, తిమ్మరాజు, రామకృష్ణ, ఎం తిమ్మరాజు, కృష్ణయ్య ,మన్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు తపస్ ఆత్మీయ సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూ ర్



దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందుకున్న ఉపాధ్యాయులు నరేష్ కృష్ణలకు తపస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఊట్కూ ర్ లోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ అవార్డులు పొందిన ఉపాధ్యాయులలో ఊట్కూరు మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండడం ఊట్కూర్ మండలానికి గర్వకారణమని కొనియాడారు. వీరు భవిష్యత్తులో ఇంకా మంచి పని చేసి ఇంకా ఎన్నో అవార్డులు పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య ఎఫ్ ఎల్ ఎన్ మోడల్ ఆఫీసర్ సురేష్ కుమార్ తపస్ సంఘం నాయకులు మాణిక్ ప్రభు నరసింగప్ప వెంకటేష్ ఘనప రాములు వెంకట రాములు విజయలక్ష్మి జయ శ్రీ సునీత ధనుంజయ గోపాల్ రమాదేవి నరసింహులు కృష్ణ గణేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

• జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్

నవ తెలంగాణ- ఊట్కూ ర్



పదిలో 100% శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ అన్నారు సోమవారం మండల కేంద్రమైన ఊట్కూ ర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మండల రిసోర్స్ సెంటర్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు ఎంఆర్ సి లో విద్యార్థుల ఆధార్ కార్డు నమోదు ప్రక్రియలను పరిశీలించారు అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో. సందర్శనలో భాగంగా 10వ తరగతి విద్యార్థులతో వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవుతున్న తీరుపై చర్చించడం జరిగింది వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరుకావాలని, 100% ఉత్తీర్ణత కోసం కృషి చేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతం పెంచుతూ ఉత్తమ ఫలితాల సాధనకు ఈ 45 రోజుల యాక్షన్ ప్లాన్ తో విద్యార్థులకు పరీక్షలకు సిద్దము చేయాలన్నారు మోడల్ పేపర్లు ద్వారా అవగాహన చేయాలని సీ గ్రూప్ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అందరూ ఉత్తీర్ణత సాధించే విధముగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు